క్లుప్తంగా

నేడు వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం

కురిచేడు: బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం స్థానిక దర్శి రోడ్‌లోని గుంటక నాసర్‌రెడ్డి కళ్యాణ మంటపంలో బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు చెప్పారు. సమావేశానికి మండలం నుంచి ఎంపికై న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల కమిటీ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రేపు కూడా..

ముండ్లమూరు (దర్శి): బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ సీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని గురువారం ఉదయం పది గంటలకు మండల కేంద్రం ముండ్లమూరులోని సాయిబాబా గుడి ఎదుట నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ చింతా శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి హాజరవుతారని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఫ్లోరైడ్ నీరు తాగొద్దు



విద్యార్థులకు ఫ్లోరోసిస్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

దర్శి: విద్యార్థులు ఫ్లోరైడ్ నీరు తాగొద్దని జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్‌టెంట్ వి.అనిల్ సూచించారు. కట్టశింగన్నపాలెం, ఎర్రోబనపల్లి ప్రాథమిక పాఠశాలలను జిల్లా ఫ్లోరోసిస్ అధికారులు మంగళవారం సందర్శించి అక్కడి గ్రౌండ్ నీటిని పరీక్షించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ విద్యార్థులు ఫ్లోరైడ్ నీరు తాగితే పళ్ల గార పడతాయన్నారు. కాళ్లు వంకర్లు తిరుగుతాయని చెప్పారు. విద్యార్థులు పళ్లు తోముకునే విధానాన్ని వివరించారు. పరిశుభ్రమైన నీటిని తాగాలని చెప్పారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎ.వేణు, ఫ్లోరోసిస్ టెక్నీషియన్ కె.అంజిరెడ్డి, హెచ్‌ఈఓ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవికుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ



వినికిడి యంత్రాలు అందజేస్తున్న ఎంఈఓ రమాదేవి

దర్శి: స్థానిక భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు మంగళవారం ఉపకరణాలు పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి బి.రమాదేవి చేతుల మీదుగా ముగ్గురు బధిర విద్యార్థులకు రెండు చెవులకు ఆరు వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. ఇద్దరు కండరాల బలహీనత కలిగిన విద్యార్థులకు సీపీ చైర్లను తల్లిదండ్రుల సమక్షంలో అందించారు.

గొట్టిపాటి లక్ష్మి దర్శిలో ఆస్పత్రి నిర్మించాలి

దర్శి: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి దర్శిలో నిర్మించాల్సింది ఇల్లు కాదని పేద ప్రజల కోసం ఆస్పత్రి.. అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కై పు వెంకటకృష్ణారెడ్డి గుర్తు చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఎస్సీ విభాగానికి నియోజకవర్గ అధ్యక్షుడిగా కొడవటిగంటి ప్రశాంత్‌కు వెంకటకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మన్నం ప్రసన్నరాజ్‌లు మంగళవారం నియామక పత్రం అందజేశారు.

ప్రైవేట్ నర్సరీలతో జర భద్రం

- పొరపాటు జరిగితే రైతులకు తీవ్ర నష్టం
- నారు నాణ్యతలో రాజీ పడొద్దు
- నిబంధనలు పాటించాల్సిందే
- 100 మిర్చి సాగు నర్సరీలు



పుల్లలచెరువులో మిర్చినారు పెంచుతున్న నర్సరీ

పుల్లలచెరువు: పశ్చిమ ప్రాంతంలో మిర్చి పంట సాగులో పుల్లలచెరువు మండల రైతులు మొదటి వరుసలో ఉంటారు. మిర్చి పంటను సాగు చేసే రైతులు నారు కోసం నర్సరీలను ఆశ్రయిస్తుంటారు. ముఖ్యంగా మిర్చి రైతులు నారు కోసం ప్రైవేట్ నర్సరీలపై ఆధారపడుతున్నారు. దీన్ని ఆసరా చేసుకుని కొందరు ప్రైవేట్ నర్సరీల యజమానులు నాసిరకం నారును రైతులకు అంటగడుతున్నారు. నర్సరీల యజమానుల మాటలు నమ్మి రూ.లక్షల పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేసిన రైతులు దిగుబడులు సక్రమంగా రాక, తెగుళ్ల బెడదతో తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రధానంగా నారు కొనుగోలు సమయంలో మోసపోతే రైతుల పరిస్థితి దయనీయంగా మారడం ఖాయం. పైరు ఏపుగా పెరిగి ఎన్ని మందులు వాడినా దిగుబడులు రాక రైతులు నష్టపోతుంటారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ నర్సరీల నిర్వాహకంలో రైతులు నష్టపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. రైతులు నష్టపోకుండా ఉండేందుకు విత్తన చట్టం ప్రకారం నర్సరీల నిర్వాహకులు తప్పని సరిగా నిబంధనలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. నిర్వాహకులు విత్తనాలు ఎక్కడ కొనుగోలు చేస్తున్నారు, ఎలా పెంచుతున్నారు, రైతులకు ఎలా ఇస్తున్నారని ఉద్యాన శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు, త్రిపురాంతకం, యర్రగొండపాలెం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో మొత్తం 100 నర్సరీల వరకు ఉన్నాయి. ఉద్యానశాఖ అధికారులు ఎప్పటికప్పుడు నర్సరీలను తనిఖీ చేయాల్సి ఉంది. లైసెన్స్ గడువు ముగిసిన నర్సరీలకు వెంటనే రెన్యువల్ చేసుకోవాలని అధిరానేలే సూచిస్తున్నారు.

నర్సరీలు పాటించాల్సిన నిబంధనలు

- నారు పెంచే నర్సరీల చుట్టూ ఇన్‌సెక్ట్ నెట్ ఉండాలి
- దానికి ఎలాంటి చిల్లులు లేకుండా ఉండాలి
- డబుల్ డోర్‌కు ఎలాంటి సందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- షేడ్‌నెట్‌కు మూడు అడుగుల విస్తీర్ణం వరకు ఎలాంటి కలుపు, చెట్లు ఉండకూడదు
- నర్సరీలో జిగురు రంగు అట్టలు ఉంచాలి.
- నర్సరీ లోపల వైరస్ నిర్మూలనకు చుట్టూరా బంది మొక్కలు వేయాలి
- ప్రతి బెడ్డుకు ముందు ఆ బెడ్డులో పోసిన నారును సూచిస్తూ కంపెనీ, వెరైటీ, నాటిన తేదీ వంటి వివరాలతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలి
- నాణ్యమైన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలి
- కొనుగోలు చేసిన కంపెనీ బిల్లులు తీసుకోవాలి
- నర్సరీలకు సంబంధించిన ఏడు రిజిస్టర్లలో పూర్తి వివరాలు నమోదు చేయాలి.
- నర్సరీ లైసెన్స్ నంబర్ ప్రింట్ చేసిన బిల్లులు మాత్రమే నారు కొనుగోలు దారులకు ఇవ్వాలి.

బయట పెద్ద బోర్డు ఏర్పాటు చేయాలి:



అనుమతులు పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నర్సరీలపై చర్యలు తీసుకుంటాం. రైతులు నర్సరీల్లో నారు కొనుగోలు చేసే సమయంలో పూర్తి వివరాలతో కూడిన రసీదు తీసుకోవాలి. అనుమతులు ఉన్న నర్సరీల్లో మాత్రమే నారు కొనుగోలు చేయాలి. రైతులే విత్తనాలు కొనుగోలు చేసి నారు పోసుకుంటే మంచిది.

– ఆదిరెడ్డి, ఉద్యానశాఖాధికారి, యర్రగొండపాలెం

జగన్‌ను చూసి భయపడుతున్న కూటమి నేతలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బూచేపల్లి, వేదికపై వెంకాయమ్మ



క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి, జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి

దొనకొండ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసి కూటమి నాయకులు భయపడుతున్నారని, ప్రతిపక్ష నేతగా రాష్ట్ర ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు ఆయన బయటకు వస్తుంటే ఆంక్షలు విధిస్తున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం దొనకొండ ఎస్ఆర్ పెట్రోల్ బంకు ఎదుట స్థలంలో మంగళవారం బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం నుంచి నాయకులు, కార్యకర్తలతో కలిసి జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే బూచేపల్లి ర్యాలీగా సభ ప్రాంగణం చేరుకున్నారు. యువకులు కేరింతలు కొడుతూ బాణసంచా కాల్చారు. శివన్న నాయకత్వం వర్ధిల్లాలి.. అంటూ ఉత్సాహంగా ముందుకు సాగారు. ప్రాణదాత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి 2004లో ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి మండలంలో అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్కరూ తమకు పరిచయమేనన్నారు.

ఏపీని అమ్మేస్తారట..

సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా అమలు చేయాలంటే ఏపీని అమ్మాల్సి వస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అనడం విడ్డూరంగా ఉందని పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. ఒక్క పథకం పూర్తిగా అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని, చంద్రబాబు అబద్ధాల కోరని ధ్వజమెత్తారు. 2014లో మోసం చేసి అధికారం చేపట్టారని, 2024లో ఈవీఎంలతో గెలిచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, దమ్ము, ధైర్యం ఉన్న నాయకుడు, కరోనా సమయంలో కూడా రాష్ట్ర ప్రజల ఆరోగ్యాలను కాపాడిన ప్రాణదాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి..అని, అలాంటి వారు ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటారని గుర్తు చేశారు. బాబుకు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. మామకు వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయ్యారని, అలాంటి వారు ప్రజల సంక్షేమం చూస్తారనటం హాస్యాస్పదమేనని పేర్కొన్నారు. బీసీలను నడ్డి విరిచిన నాయకుడు చంద్రబాబునాయుడేనని చెప్పారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటాం..

తమ కుటుంబం ఎల్లప్పుడూ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటుందని, కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు ఎవరూ భయపడవద్దని, 2029లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తుందని, ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉంటూ కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని బూచేపల్లి పిలుపునిచ్చారు.

సీఎంవీ మాయమాటలు

మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మండిపడ్డారు. మహిళలకు ప్రతి నెలా రూ.1500, ఫ్రీ బస్సు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చలేదన్నారు. బాబును నమ్మవద్దని, ప్రజల మనిషి జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి వారిని మనం 2029లో ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెంకాయమ్మ పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు క్యూ ఆర్ కోడ్ ప్లకార్డులతో బాబు చేసిన మోసాలను తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు క్యూ ఆర్ కోడ్‌లో నిక్షిప్తమయ్యాయని బూచేపల్లి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషా మురళి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం శ్రీధర్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి గుంటు పోలయ్య, నియోజకవర్గం బూత్ కమిటీ కన్వీనర్ కాలూరి రమణయ్య, దర్శి నియోజకవర్గ వలంటరీవింగ్ నేత కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా యాక్టివిటీ సభ్యుడు బత్తుల వెంకట సుబ్బయ్య యాదవ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పత్తికొండ వెంకట సుబ్బయ్య, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు వినుకొండ కొండలరావు, మండల ఉపాధ్యక్షుడు ఇండ్ల శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షుడు వడ్లమూడి బుజ్జి, మాజీ జెడ్పీటీసీ గుంటు జాకోబు, సర్పంచ్‌లు నూనె సరోజా వెంకటరెడ్డి, భీమినేని వెంకటేశ్వర్లు, ఐలూరి శ్రీనివాసరెడ్డి, బాపనపల్లి శ్రీను, ఎంపీటీసీలు తాల్లూరి లక్ష్మీనగేష్, బండారు రాజు, కసిబిసి నాగరాజు, మాజీ సర్పంచ్‌లు నాగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పాతకోట కోటిరెడ్డి, రామగిరి హుస్సేన్, తమ్మనేని సుబ్బారెడ్డి, బాబు, మువ్వా రమణయ్య, సయ్యద్ సైరాభాను, సయ్యద్ ముజాయిద్, పాపా, షేక్ రసూల్‌బాషా, సయ్యద్ రహమతుల్లా, గోనె జాకోబు, గుడిపాటి నాసరయ్య, పులిమి శివ, కిన్నెర ప్రసాద్, వెన్నపూస చెంచిరెడ్డి, గొంగటి పోలిరెడ్డి, ఎగ్గోని కృష్ణారెడ్డి, నాగార్జునరెడ్డి, పాతకోట ఆదినారాయణరెడ్డి, కందుల వెంకటేశ్వరరెడ్డి, వై.గురవయ్య, ఐనోలు వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బారెడ్డి, ముడమంచు చిన్న ముసలయ్య, డి.ఇస్మాయేల్, ముడమంచు చిన్న ఎల్లయ్య, చింతగుంట్ల నాగార్జున, గుమ్మా ఆదినారాయణ, బాలకృష్ణ, హర్షవర్ధన్‌రెడ్డి, యామన బ్రహ్మారెడ్డి, కొంగలేటి మోషే, పి.మాల్యాద్రి, బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, తమ్మినేని వెంకటేశ్వర్రెడ్డి, పాతకోట యలమందరెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

వివిధ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే బూచేపల్లి



వైఎస్సార్ సీపీ కార్యకర్తను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి

కురిచేడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మండలంలో సోమవారం రాత్రి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కల్లూరు ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట, ఊరేగింపు సందర్భంగా గ్రామస్తులు డప్పు మోతలతో బూచేపల్లికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి విగ్రహానికి కొబ్బరికాయ కొట్టి పూజారుల ఆశీస్సులు అందుకున్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్త కుమారుడు నాగార్జున పుట్టిన రోజు వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. పాతకల్లూరులో పార్టీ కార్యకర్త మాచర్ల వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనారోగ్యంతో ఉన్న పార్టీ కార్యకర్త మల్లవరపు దేవయ్యను పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, సర్పంచ్ నక్కా రామకృష్ణ, మండల కన్వీనర్ యన్నాబత్తుల వెంకట సుబ్బయ్య, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, నియోజకవర్గ పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు మేరువ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ కానాల శివారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు సారెడ్డి నాగిరెడ్డి, అంకె గోపాలకృష్ణ, మండల దివ్యాంగుల వింగ్ అధ్యక్షుడు మల్లవరపు ఏసురత్నం, సోషల్ మీడియా కన్వీనర్ కోలా సంతోష్ కుమార్, క్రిస్టియన్ మైనార్టీ వింగ్ అధ్యక్షుడు ముక్తిపూడి స్టాలిన్ పాల్, నాయకులు పాతకోట వెంకటరెడ్డి, పోలేబోయిన పెద పెద్దయ్య, కండే గంగయ్య, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, సాదం నాసరయ్య, బొమ్మనబోయిన ఆంజనేయులు, పోలేబోయిన సుబ్రహ్మణ్యం, నక్క బుజ్జి, చిన్న ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల పరిశీలన



పథకాల గురించి తెలుసుకుంటున్న కేంద్ర బృందం

ముండ్లమూరు (దర్శి): కేంద్ర ప్రభుత్వం నిధులతో అమలు చేస్తున్న పథకాలను కేంద్ర బృందం సభ్యులు ప్రభాత్ శర్మ, నందలాల్ గుర్జార్ పరిశీలించారు. వీరు మంగళవారం మండలంలోని భీమవరం, పూరిమెట్ల గ్రామ పంచాయతీలను సందర్శించారు. ఎంపీడీవో శ్రీదేవి ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన రైతు వారి కుంటలు, పశువుల నీటితొట్లు, జాతీయ భద్రత పెన్షన్ల పంపిణీ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వెలుగు సంక్షేమ పథకాలకు సంబంధించిన రికార్డులు, పనులు పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీడీ బసవ సుబ్బారావు, వెలుగు ఏపీడీ లక్ష్మిరెడ్డి, ఏపీఓ వెంకట్రావు, పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ సీతా శివ రామకృష్ణ పాల్గొన్నారు.

కందిలో యాజమాన్య పద్ధతులు అవసరం



మాట్లాడుతున్న శాస్త్రవేత్త రమేష్

దర్శి: కంది సాగులో యాజమాన్య పద్ధతులు తప్పనిసరిగా పాటించాలని కేవీకే సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో తిమ్మాయిపాలెం, కట్టుబడివారిపాలెం, కురిచేడు మండలం అలవలపాడు, ఎన్ఎస్పీ అగ్రహారం, ముండ్లమూరు మండలం ఈదర, సింగన్నపాలెం గ్రామ ఎస్సీ రైతులకు కందిలో యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. రమేష్ మాట్లాడుతూ కంది ఎల్ఆర్‌జి 52 రకం గుణగణాలను రైతులకు వివరించారు. కంది సాగులో రైతులు చేపట్టబోయే సస్యరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. కంది సాగుకు ఎలాంటి చీడపీడలు ఆశిస్తాయి, అవి ఆశించినప్పుడు ఎలాంటి సమగ్ర సస్యరక్షణ పద్ధతులు రైతులు చేపట్టాలో చెప్పారు. అనంతరం కంది ఎల్ఆర్‌జీ 52 రకాన్ని 50 మంది ఎస్సీ రైతులకు రెండు కిలోలు చొప్పున అందజేశారు. శాస్త్రవేత్తలు డాక్టర్ టి.వెంకటేశ్వర్‌రెడ్డి, టి. మానస పాల్గొన్నారు.

పంటల బీమా గడువుకు రెండు రోజులే



పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

కురిచేడు: రైతులు పంటల బీమా చేసుకునేందుకు రెండు రోజులే గడువు ఉందని మండల వ్యవసాయాధికారి బి.సంపత్ కుమార్ తెలిపారు. మండలంలోని దేకనకొండ, పెద్దవరం గ్రామాల్లో సాగు చేసిన పత్తి, కంది, బొప్పాయి పంటలను ఆయన మంగళవారం పరిశీలించారు. ప్రస్తుతం పత్తి పంటలో పచ్చ దోమను గమనించామని, పచ్చదోమ పిల్ల, పెద్ద పురుగులు గుంపులు గుంపులుగా ఆకు భాగం నుంచి రసాన్ని పీల్చి ఆకు ముడుచుకొని క్రమేపి లేత పసుపు రంగుకు మారి మొక్కలు గిడసబారుతాయని చెప్పారు. పురుగు ఉధృతి ఎక్కువైనప్పుడు ఆకు అంచుల నుంచి ఎర్రగా మారతాయని తెలిపారు. దీని నివారణకు కాండానికి మందు పూసే పద్ధతి ద్వారా తక్కువ ఖర్చుతో సమర్థంగా రసం పీల్చే పురుగులను నివారించవచ్చని వివరించారు. అనంతరం ఏడీఏ కె.బాలాజీనాయక్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో భాగంగా ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లా నోటిఫైడ్ పంటలుగా వరి, కంది సజ్జ, ఎండు మిరప, మినుము, నువ్వులు, పత్తి పంటను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆత్మ బీటీఎం నాగభూషణం, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.అనూరాధ, డి.హారిక పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీసుల దాడులు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాసరావు

దర్శి: మద్యం అక్రమ అమ్మకాలను నిరోధించడంలో భాగంగా బెల్ట్‌షాపులపై దాడులు చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం బెల్ట్‌షాపులపై దాడులు చేసి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కొత్తరెడ్డిపాలెం సమీపంలోని కాలువ వద్ద వెంకటయ్య అనే వ్యక్తి 15 మద్యం సీసాలతో బెల్ట్‌షాపు నిర్వహిస్తుండగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎనిమిది నెలల్లో మద్యం అక్రమంగా విక్రయిస్తున్న 99 మందిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. సుమారు 1122 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వ్యక్తులపై దాడులు చేసి 26 కేసులు నమోదు చేశామన్నారు. దాడుల్లో దర్శి ఎక్సైజ్ ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది ఖాసింపీరా, శ్రీనివాసులు, సాయిబాబా, ఓ.శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.

దొనకొండ పీఎంశ్రీ పాఠశాలలో లైవ్



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు

దొనకొండ: కేంద్ర మానవ అభివృద్ధి వనరుల శాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ 2020 ప్రారంభమై ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఎంపికైన పీఎంశ్రీ పాఠశాలల్లో మంగళవారం ప్రత్యేక లైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లైవ్‌లో మాట్లాడినట్లు ప్రధానోపాధ్యాయుడు వీవీ రామాంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు ప్రాంతీయ విద్యా సంచాలకులు బి.లింగేశ్వరరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని వారు ఆవిష్కరించారు. మండల విద్యాధికారులు ఎస్.సాంబశివరావు, షేక్ అమీర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

పెద్దదోర్నాల: ప్రతి విద్యార్థి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మహేష్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలతో కలిగే దుష్పరిణామాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్సై మహేష్ పోక్సో చట్టాలు, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్‌టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు, మహిళలపై జరిగే నేరాలు, సమాజంలో యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వివరించారు. డయల్ 100, 112 సేవల వినియోగం, ఓటీపీ మోసాలు, ఫేక్ లోన్ యాప్‌లు, వాట్సాప్ లింక్‌లు, డిజిటల్ మోసాలపై అవగాహన కల్పించారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై మహేష్

అడవులు అంతరిస్తే పర్యావరణానికి ప్రమాదం



మొక్కలు నాటుతున్న అటవీ అధికారి హరి



సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డీఆర్వో రామానాయక్

- ఫారెస్ట్ రేంజి అధికారి హరి

పెద్దదోర్నాల: అడవులు అంతరించిపోతే పర్యావరణం తీవ్ర ప్రమాదంలో పడుతుందని స్థానిక ఫారెస్ట్ రేంజి అధికారి హరి పేర్కొన్నారు. అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక గణపతి ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని మనుగడ, పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని చెప్పారు. అంతరించి పోతున్న పులుల సంతతిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం నల్లమల అడవులను రాజీవ్ పులుల అభయారణ్యంగా గుర్తించిందన్నారు. అడవులు వాటిలో జీవించే పెద్ద పులులు, ఎన్నో జీవరాసుల సంరక్షణ బాధ్యత తమపై ఉందని, పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు మొక్కల పెంపకమే శరణ్యమన్నారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. సిబ్బంది చెన్నయ్య, బాబు, గంగాధర్ పాల్గొన్నారు. అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెక్కంటి రేంజ్ పరిధిలో డీఆర్వో రామానాయక్, మోహన్‌కుమార్‌లు వనాలు, వన్యప్రాణుల ప్రాముఖ్యతపై సిబ్బందికి అవగాహన కల్పించారు.

పవన కుమారునికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

పుల్లలచెరువు: పవన కుమారుడైన ఆంజనేయస్వామికి భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడివరం ఆంజనేయస్వామి ఆలయంలో పూజారి శంకర్ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు విరివిగా పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.